# సాహిత్య [illegible]

## శ్రీరాగం

నాన్నపోయి రెండురోజులయింది.

చితిలోచేరి దగ్ధంకావలసిన నాన్న. అలా కాలేదనే భావన నన్ను. నాన్న పోయారనే దిగులును మరపిస్తూంది.

కాని ఇంట్లో అందరూ అతన్ని దహనం చేయలేదని మండిపడుతున్నారు. నోటితో చెప్పకపోయినా వాళ్ళముందర నేను ఫీల్ అయేవాడిని.

నేను చేసినపనికి నన్నో కసాయివాడిగా జమకడ్తున్నారు. ఇలాంటిపని ఎలా చేయగలిగావురా అన్నట్టు చూస్తున్నారు. నేను కూడని పని అసలుచేయనేలేదు. నేను చేసింది అందరూ ఇంతత్వరలో హర్షిస్తారని అనుకోను కూడా. దీనికికారణం మనలో గూడుకట్టుకునివున్న భావాలు మొదట నశించిపోవాలి కాని అవిపోయేందుకు పోతరంపడుతుంది.

అసలు మనదేశంలో ఎంతలేనివాడైనా చావుని ఒకపెళ్ళిలా జరుపుకుంటాడు. ఇంట్లో ఎవరు శాశ్వతంగాదూరంఅయినా బ్రతికివున్న వాళ్ళమీద మోపలేనంత ఖర్చుమోపి—కసితీర శిక్షవిధించేయి మన కట్టుబాట్లు కటిక దరిద్రుడుకూడా మనస్సులో తిట్టుకుంటూ మీదకు సంతాపం అందుకుంటూ విధిగా కర్మలుజరిపించి తీరాలి.

బ్రతికివున్నప్పుడు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసినవాళ్ళుకూడా వాళ్ళుపోయింతర్వాత దిగులుపడుతూ ఎంతో ఘనంగా కర్మ జరిపిస్తారు

ఈ శ్రద్ధలో ఏకొద్దిమాత్రంఅయినా తల్లిదండ్రులు బ్రతికి ఉన్నప్పుడు చూపిస్తే వాళ్ళ కొన్ని కన్నీటి బొట్లుఅయినా తుడవ గలిగేవారేమో?

వీళ్ళలో చాలాభాగం తల్లిదండ్రుల వృద్ధాప్యాన్ని అసహ్యించుకున్న వాళ్ళే.

అసలు కర్మకునాంది కొడుకు ఇంటివ్యవహారాలన్నీ తనచేతులతో తీసుకున్న మొదటి రోజునించే మొదలుకావాలి. అలాకాకుండా బ్రతికిఉన్నన్నాళ్ళూ పట్టెడన్నం పెట్టేందుకు వెనుకాడేవాళ్ళు చనిపోయింతర్వాత విందుభోజనాలు చేయించడం హాస్యాస్పదంగా వుండదూ?

నాకూ మానాన్నకూ వున్నసంబంధం ఒక్కరక్త సంబంధం మాత్రమేకాదు. మాది మానసికంగా ఇంకాచెప్పాలంటే ఆత్మలు ఒక్కటిగా పెనవేసుకుపోయిన బంధం. ఈరోజు నేను మెడికల్ కాలేజీకి డ్రస్‌చేసుకుని పాఠాలు బోధించేందుకు వెళ్ళవస్తున్నానంటే (నాన్నపోయింతర్వాత) నాలో దుఃఖం లేదనికాదు. అది బయటికి చూపించే సమర్థత లేదు.

కాని నా తమ్ముళ్ళో! వాళ్ళు ఇప్పటికీదిగులుగా విచారంగా ఏదోపోగొట్టుకున్నవాళ్ళలాగ మెలుగుతూ అందరితో అయ్యోపాపం అనిఅనిపించుకునేవాళ్ళలాగే వుండివుంటారు.

నాకు అనిపిస్తూంది ఇప్పుడు అసలు వీళ్ళు నా తమ్ముళ్ళేనాఅని, నాతండ్రి రక్తంపంచుకు పుట్టేరాఅని.

పదేళ్ళనించి ఉద్యోగాలుచేస్తూ ఒక్కరోజూ "నాన్నా! నాదగ్గరవచ్చివుండు" అన్నపాపాన్నపోలేదు.

వాళ్ళ క్షేమసమాచారంగురించి ఆరాటపడే నాన్నకు ఎప్పుడూ ఒక్క ఉత్తరంకూడా వాచ్చేదికాదు.

నాన్న అంటూండేవాడు "వీళ్ళు దూరంనించి మరీ దూరానికివెళ్ళిపోతున్నారు ఎవరో తరముతూన్నట్టు. వీళ్ళు ఎందుకు ఇలా తయారయేరో నాకు తెలుసురా" అని.

స్వతహాగా నాతమ్ముళ్లు ఇలాంటివాళ్ళుకాదు. పెళ్ళి అయింతర్వాతకూడా కొన్నాళ్లు బాగానే ఉన్నారు. అప్పటికి నేను ఎం ఎస్. అనాటమీ రెండో సంవత్సరం చదువుతున్నాను. చదువు

---

**అతని ఉద్దేశంలో నేను కొడుకునీ అతను తండ్రీ అనికాదు, అతను కొడుకూ నేను తండ్రీనీ అని అర్థం. కొడుకు ఎప్పుడూ తండ్రి బాధ్యత తండ్రి రక్షకుడుగా, బాగోగులు చూసేవాడిగా ఉండాలి ఇప్పుడు నా బాగోగులు అన్నీ నీవే చూస్తున్నావు అందుకే అలా పిలుస్తున్నారా....**

---

**పోటీలో కన్సొలేషన బహుమతి రు.250 పొందినకథ**



శాస్త్రయు నాకు అసిస్టెంటు ప్రొఫెసర్‌గా ఉద్యోగంరాగానే వాళ్ళప్రవర్తనలో కొద్దిగా మార్పుకనిపించింది. ఇంట్లో అమ్మమీద నాన్న మీద నా మరదళ్ళ రుసరుస ఎక్కువయింది.

అప్పటికి నాన్న ఇంకాపనిచేస్తూనేవున్నారు. ఇంకో మూడునెలలలో రిటైరు కాబోతారు కూడా.

పరోక్షంగా వాళ్ళుఅనేమాటలు నేను సహించలేక ఓరోజు కేకలేసేను వాళ్ళమీద. ఆతర్వాత రెండు నెలలు ఏమీజరగనట్లే గడచి పోయింది.

ఒకరోజు సాయంత్రం నా తమ్ముళ్ళిద్దరూ ఇంటికివస్తూనే "నాన్నా ! మా ఇద్దరికీ ట్రాన్స్ ఫర్ అయింది" అన్నారు.

"ఇద్దరికీనా—"

"అవును"

పేపరు చదువుతూన్న నాకు యిదేదో కొంచెం ఆశ్చర్యం అనిపించి మొదట మూగపోయాను. తర్వాత తేరుకొని "నేను ట్రాన్స్‌ఫర్ క్యాన్సిల్ చేయించనా ?" అంటూ అడిగేను.

నా ఆఖరితమ్ముడు కొత్త చదువుతున్నవాడు

కలవాడు "అక్కరలేదులే" అన్నాడు కరుకుగా. ఆస్వరంలో వాడికి ఇక్కడవుండడం ఇష్టం లేదన్నట్టు ధ్వనించింది.

నా పెద్ద తమ్ముడు అంతగట్టిగా మాట్లాడలేదేమో వాడు ముభావంగా వుండిపోయేడు

నాన్నమాత్రం ఆరోజు చాలాబాధపడ్డాడు

ఇది అతని రిటైరుమెంటుకు పదిరోజుల ముందు జరిగిన సంఘటన.

కొడుకులు వృద్ధాప్యంలో అతని నించి దూరంకావటం సహించలేక పోయేదేమో "వొద్దురా! మీఅన్న ప్రయత్నంచేసి ఈ ట్రాన్స్‌ఫర్ ఆపుచేస్తాడురా" అన్నాడు ఉండబట్టలేక.

ఆఖరివాడు తిరిగి అదే కంఠధ్వనితో "అక్కరలేదులే! నీకు మేంఎక్కడవున్నా జరిగేనష్టంలేదు. అంతగా వుందనుకుంటే మమ్మల్నికూడా మంచి చదువులు చదివించేవాడివి"

ఇదన్నమాట వాళ్ళను దొలుస్తూన్నపురుగు యిది యీమధ్యనే వాళ్ళలో ప్రవేశించింది. దీన్ని ప్రవేశపెట్టినవాళ్ళు ఎవరో నాకుతెలుసు.

ఈ మాటకు నేను ఊరికేఉండలేక "నాన్న ఎప్పుడూ చదువుకో అని అనేవాడేకాని వొద్దు అని వొక్కనాటికీ చెప్పేమనిషికాదు. మీరే చదువు నిర్లక్ష్యంచేసి ప్రతీ పరీక్ష ఫెయిల్ అవుతూ – యిక చదవను అని చెప్పేరు" అంటూ గతాన్ని గుర్తుచేసేను.

వృద్ధిలోకి తీసుకురావాలంటే చదువు వొక్కటేనా ఉంది. బిజినెస్ చేయించొచ్చుగా మాతో."

నాన్నకు అంత డబ్బులేదే.

"నిన్ను యింతంత చదువులు చదివించేందుకు డబ్బుందికాని మా బిజినెస్‌కి కాస్తంత సర్దుబాటు చేసేందుకు డబ్బులేదా?"

నాన్న వొక చిన్న స్కూల్‌లో తెలుగు టీచరు. అతనికి వచ్చే ఆదాయం సరిగ్గా మా తిండీ బట్టలకే సరిపోయేది. మీద వొక్క పైసా సంపాయించేవాడుకాదు.

అతనికి టీచరుగా చాలామంచి పేరుంది. అతనంటే విద్యార్థులు చాలా యిష్టపడేవారు. వాళ్ళకు తెలియని విషయాలు యింటికివచ్చి తెలుసుకునేవాళ్ళు. అతను యింటిదగ్గర ఫీజు చేయకపోవడంనించి యింట్లో పిల్లలు రోజు రోజుకీ అధికం అయేవారు.

"నువ్వు డబ్బుతీసుకోకుండా ప్రయివేటు చెప్పి మానోట్లో మట్టికొడుతున్నావయ్యా" అనేవారు తోటి టీచర్లు.

'విద్యావంతుల్ని చేయడంలోఉండేసంతోషం అలా చేసేందుకు వెలకట్టడంలో ఉండదయ్యా' అనేవారు నాన్న.

అతనితో వాదనకు దిగాలంటే తోటిటీచర్లకు భయం. అతను గట్టిగా నోరువిప్పితే అతని విజ్ఞానంతో ఎదుటి మనిషి లేకితనాన్ని బయట పెట్టించి వాళ్ళను చిన్నబుచ్చేవారు. అందుకే మరేం మాట్లాడలేకపోయేవాళ్ళు.

అలాంటి నాన్న నామీదడబ్బు ఏంగుప్పించగలడు? నన్ను ఉత్తేజపరిచి నాచేత బాగా చదివించి స్కాలర్‌షిప్‌లమీద చదివించేలా చేయడం తప్పితే. యివన్నీ తమ్ముళ్ళకు తెలిసి కూడా యీరోజు యిలా మాట్లాడుతున్నారంటే! వాళ్ళకు మానసిక జాడ్యం ముదిరిపోయిందన్నమాట. అలాంటివాళ్ళతో మాట్లాడీ కూడా లాభంలేదు. అందుకే ముభావంగా ఉండిపోయేను.

నాన్న రిటైరు అయినా–అతన్ని యింట్లా స్టూడెంట్లు ఖాళీగా ఉండనిచ్చేవారుకాదు.

ఇంత తీరుబాటులేకుండా ఉంచుకున్నా–అతని మనస్సు దూరంలోఉన్న కొడుకులవైపు లాగేది. ఇక తను వాళ్ళను చూడకుండా ఉండలేను. అనుకున్నప్పుడు–తనే వెళ్ళేవారు.

వెళ్ళిననాడు వొక పదిహేనురోజులయినా ఉండకుండా వెంటనేతిరిగివచ్చేవాడు. "ఎందుకు నాన్నా యీ వృద్ధాప్యంలో దూరప్రయాణాలు చేస్తూ వెంటనే వచ్చేయడం" అంటే–

"నేను వెళ్ళింది వాళ్ళను చూసేందుకు. చూసేసేను. ఇక నాకు అక్కడ పని ఏం ఉంటుంది. అందుకే వచ్చేసేను–" అతని ముఖంలో వెళ్ళినందుకు పశ్చాత్తాపం కొట్టొస్తున్నా మాటలు మాత్రం అలా వొచ్చేవి.

అంతేకాని వొక్కమాట తన నోటి వెంబడి వాళ్ళగురించి చెడ్డగా చెప్పేవారుకాదు.

ప్రతీ ఆరునెలలకూ అతను తమ్ముళ్ళని చూసేందుకు వెళుతున్నా వాళ్ళు వొక్కసారి అయినా యితన్ని చూసేందుకు రాలేదు. ఇతను వెళ్ళిన ప్రతీసారీ వొట్టిచేతులతోకాకుండా ఏదో వొకటి తీసుకువెళ్ళేవాడు. అయినా వాళ్ళకి యితనిమీద కోపం పోలేదు.

అతను అలా వొకసారి స్టేషనుకువెళ్ళి, స్టేషను ప్లాట్‌ఫారమ్‌మీద అరటిపండు తొక్కమీద కాలువేసి జారి పడిపోయేడు కాలుతొంటి ఎముక విరిగింది.

ఆ వయస్సులో ఏ ఎముక విరిగినా అతకడం మహాకష్టం. ఇక తొంటి ఎముక గురించి అసలు చెప్పనే అక్కరలేదు.

పొద్దున్న అయిదు గంటలకే నిదురలేచి తిరిగి రాత్రి పదకొండుదాకా ప్రక్కఎక్కని మనిషి–ఎల్లప్పుడూ ప్రక్కనే అంటిపెట్టుకుని ఉండసాగేడు. అతనికి యిప్పుడు ఓ ప్రక్కనించి మరోప్రక్కకు వొత్తిగిల్లాలన్నా వొక మనిషి సహాయం అవసరం కావలసివచ్చేది.

అసహాయంగా అన్నిటికీ నామీదే ఆధార




## ఎవరు?

మంత్రి మారుతీరావు ఓ సభలో ఉపన్యసిస్తున్నాడు.

"ప్రజలే రాజ్యం. రాజకీయే ప్రజలు" అన్నాడు గంభీరంగా.

"మధ్యలో ఆవిడెవరు?" అడిగాడో వండేహాలరావు

–టి. శేఖర (కడియం)





**న్యాయం ?**

'నా కి యం ం కా వా లి' అంటూ ...అంతా మంత్రిగారి దగ్గరకి ఊరేగిం ... వెళ్ళారు

"...తే మీరంతా ముం దు గా మోస ..." అన్నారు మంత్రిగారు తెలివిగా.

-టి. కేశవ (కడియం)

...స్థితిలో ఉన్న నాన్నమీద నా అభి ... మరింత పెరిగింది.

... కాలేజీనించి రాగానే యితరవ్యాపకాలు ... పెట్టుకోకుండా నాన్ననే అంటిపెట్టుకుని ... అతను ఆ స్థితిలో నన్ను నాన్నా! ...వేవాడు.

... ఉద్దేశంలో నేను కొడుకునీ అతను ... అనికాదు, అతను కొడుకూ నేను ... అని అర్థం. కొడుకు ఎప్పుడూ తండ్రి ... తండ్రి రక్షకుడుగా, బాగోగులుచూపే ... ఉండాలి. ఇప్పుడు నాబాగోగులు అన్నీ ... చూస్తున్నావు. అందుగురించే అలా పిలు ... అనేవాడు

... చదువుకున్న వాళ్ళంటే యిష్టం. ...వాళ్ళంటే యిష్టం. అందుకే చదువు ... వాణ్ణే వెన్ను చరచి "చదువుకో!" ... ప్రోత్సాహం యిచ్చేవాడు.

... పరీక్షల్లో—నేను చదివినంత ... అతనూ నాతో కూర్చొనేవాడు.

"...ఎందుకు నాన్నా యీ శిక్ష" అంటే ... బాధ్యతరా" అనేవాడు. అతను ... తెలుగు టీచరుగా పనిచేసినా అతని ... విజ్ఞానం అపారం. దాన్ని పంచుకునే ... అతనికి సరదా.

... కాలంలో నన్నయ, పోతన, కాళిదాసు ... కాలక్షేపానికి యిలా చదివేసి ... పుస్తకాలు కావాలి. "అంటూ ... లోని బాధను వ్యక్తం చేసినప్పుడల్లా ... చెప్పేవి వినేవాడు లేడని దిగులు ... నేను వింటాను" అనేవాడు

... ఆనందంతో ఆ కావ్యాల్లోని మాధు ... విజ్ఞానాన్ని, అంతర్యాన్ని వివరించే

... మనిషికి కావలసింది వివేచనరా

ఇది పాతది అని కొట్టిపారేయొద్దు. కౌగిలించు కోవద్దు. మన ఆచారాలలో కొన్ని యిప్పటికీ మనకు అర్థం కాకుండా ఉన్నాయి. అంత మాత్రం చేత వాటిని అవహేళన చేయడం పనికిరాదు. ప్రతీ ఆచారానికీ ఒక ముఖ్య ఉద్దేశం అంటూ ఉంది. ఆ ఉద్దేశంతోనే అది మొదలయింది. అది ఏంటో తెలుసుకో. యిప్పటి పరిస్థితులలో—అది ఆచరణ యోగ్యమా కాదా—అని ఆలోచించు. ఆటు తర్వాతే ఆచరించు. అంటూ విషయాలని నిశితంగా తర్కించి విమర్శించి ఆచరించటం నేర్పేడు.

తండ్రి ఒక విధంగా తన గురువు. తన దైవం. అలాంటి మనిషితో తను కసాయిగా ఎన్నటికయినా ఉండగలడా.

ఉండలేనని తనకీ తెలుసు. తన తండ్రి ఆత్మకీ తెలుసు.

తన తండ్రి చనిపోగానే అతని కళ్ళను తను అయ్‌బాంక్ (Eye bank) కి డొనేట్ చేసేడు.

కొడుకై ఉండి తండ్రి కళ్ళు పీకించేసేడు అన్న పెద్ద రభస మొదలయింది. ఎప్పుడూ చచ్చిన శవాలమధ్య ఉంటూండేవాడు—వాడికి మనస్సు ఏం ఉంటుందిలే" అంటూ మరొకరు అన్నారు.

చచ్చిన శవాలు అంటున్నారు. వాళ్ళే విజ్ఞానాన్ని పంచి యిచ్చేవాళ్ళని వీళ్ళకు ఎలా తెలుస్తుంది. కాబోయే ప్రతీ డాక్టరికీ అవి పాఠాలు చెప్పే టీచర్లు అని వీళ్ళకేం తెలుసు. వైద్య శాస్త్రం శవాలని మొదట్లో సంపాయించకపోయి ఉంటే—యీ రోజు శరీరంలో చర్మం క్రింద ఏం ఉందో ఎవరికైనా తెలిసేదా యీ శవాలు చెప్పిన పాఠాలమీదే అనాట మీ అంతా రాయబడిందనీ అదే సర్జరీకి నాంది అని ఎందరికి తెలుసు?

యీ చనిపోయిన వాళ్ళే బ్రతికున్న వాళ్ళకు పాఠాలు నేర్పిస్తారు.

ది డెడ్ టీచ్ ది లివింగ్.

తను గత ఎనిమిదేళ్ళుగా అనాట మీ డిపార్టుమెంటులో పనిచేస్తున్నాడు అసిస్టెంటు ప్రొఫెసర్‌గా. తొందరలో ప్రొఫెసర్ అవబోతాడు కూడా. తన ఎరికలో అక్కడికొచ్చే శవాలన్నీ అనాధలవే. అంతేగాని ఒక్క శవం అయినా కుటుంబం తాలూకు వ్యక్తులు మనస్ఫూర్తితో డొనేట్ చేయబడలేదు. యీ విషయమే తను హేమతో అన్నాడు ఒక రాత్రి.

హేమ ఎవరంటారా?

హేమ నా భార్య. ఆమె గురించి ఒక్క మాటలో చెప్పాలంటే నేను అదృష్టవంతుణ్ణి అని చెప్పాలి. అటువంటి భార్యలు చాలా అరుదుగా దొరుకుతారు. ఆమె ఒక ప్రక్క గృహిణిగా మరో ప్రక్క తల్లిగా మరో


తెల్లమచ్చలు

మా వ్వస్తికా బ్యూటీ తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 వెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా కేష్‌రంజన్ ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్లవెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు ధర రు 12 3 Phials 30/-.

SHYAM AYURVED BHAVAN (5)
P.O. Katri Sarai (Gaya)





నూతన యవ్వనం పొందండి. సంతానవంతులుకండి!

చర్మవ్యాధుల నుండి విముక్తులుకండి!

హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శ్రీఘ్రస్ఖలనము; అంగము చిన్నదగుట అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట మొ॥ చర్మవ్యాధులకు అద్భుత చికిత్స, పోస్టుద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారం భీమవరం షణ్ముఖ లాడ్జినందు ఉ. 8 నుండి సా. 5-30 వరకు క్యాంపు కలదు

డా. డి. మార్కండేయులు ఆయుర్వేదభిషక్

సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్ట్ పొన్నూరోడ్ గుడివాడ 521301, ఫోన్: ఎడ్డ. 540

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2×2 రుబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు_ వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు
గవర్నరుపేట........విజయవాడ-2.

పీజె (PEEJAY)
స్టెయిన్‌లెస్ స్టీల్
వాటర్ ఫిల్టర్
ఓరియంట్
టేబుల్ & సీలింగ్ ఫ్యాన్స్
జాన్సన్ మెక్కర్స్

కూల్‌హోమ్ ఫ్యాన్స్
నవీన
ఎంటర్‌ప్రైజెస్
2-1-327/17, నెటిఫికల్ మార్కెట్ స్ట్రీట్
నల్లకుంట, హైదరాబాద్
సోలార్
ఎంటర్‌ప్రైజెస్

ప్రక్క డాక్టరుగా తన ధర్మాలన్నీ నిర్వహించేది.

వీటికి తోడులోతైన భావాలు కలిగినవ్యక్తి.

మా నాన్నగారు పడి కాలు విరగగొట్టుకుని మంచానికి అతుక్కుపోయింతర్వాత ఆమె లాంగ్ లీవ్ తీసుకుని యింటిలోనే ఉండిపోయింది. నేను కాలేజీకి వెళ్ళిపోయి—ఆమె ఆసుపత్రికి వెళితే పెద్దదయిన అమ్మ-నాన్న అన్ని అవసరాలు తీర్చలేదని ఆమె అభిప్రాయం.

మా తమ్ముళ్లో ఎవరైనా అప్పుడప్పుడు వస్తారా అంటే అదీ లేదు. ఎప్పుడైనా వొక ఉత్తరం మాత్రం వచ్చేది తమ దిగులును తెలుపుతూ.

నాన్నని పనివాళ్ళపై వదిలి వేద్దామా అంటే నా మనస్సు వొప్పేదికాదు. నాన్నని పసిపాపలా చూసుకునే వయస్సిది. ఎంత పనివాళ్ళయినా యింటివాళ్ళలా అవసరాలు తీర్చలేరని నా అభిప్రాయం.

హేమని నేను లీవ్ పెట్టమని బలవంతం చేయలేదు. ఆమె తన మనస్ఫూర్తిగా ఉండిపోయింది. ఆమె నాతో "మన పిల్లలు చిన్నవాళ్ళండీ ఆఖరి వాడికి యింకా మూడు నెలలు కూడా నిండలేదు. వీడికి కొత్త రెండేళ్ళు దాటే వరకూ—నేను ఉద్యోగానికి పోదలచుకోలేదు. ఇటు పిల్లల సంరక్షణ చూసి నట్టుంటుంది అటు మావగార్నీ కనిపెట్టుకున్న టుంటుంది" అని అంది తను సెలవు తీసుకునే ముందు.

అలా ఆమె యింటిలో ఉండిపోయింది.

హేమలో విప్లవాత్మక భావాలు ఎన్నో ఉన్నాయి. అప్పుడప్పుడూ, ఆమె మాటల్లో అవి బయట పడుతుండేవి. ఆమె ఏ విషయమైనా చర్చించేటప్పుడు చాలా ఆవేశంతో చర్చించేది.

నేను అన్న ప్రశ్నకు ఆమె "అవును మనం వొకమంచి పని గురించి కొన్ని త్యాగాలు అంటూ అసలు చేయలేం. చితిమీద శవం కాలితే వాతావరణాన్ని కలుషితం చేయడం తప్పితే మీరింకేం చేయలేదు. భూమిలో పాతిపెడ్తే కుళ్ళి పోతుంది. ఈ రెండూ కాకుండా అలా పారేస్తే కాకులకో గద్దలకో వినియోగం అవుతుంది.

అలా వ్యర్థం కాకుండా ఈ శరీరం ఉపయోగపడే విధం వైద్య విద్యార్థుల విజ్ఞాన పరిధిని విస్తృతం చేయడమే. కాని మనం అలా చేయం ఎందుకంటే మనమూ సెంటిమెంటల్ క్రీచర్స్ కాబట్టి



**సహాయం**

కోర్టులో విచారణ జరుగుతోంది.

"ఈ అమ్మాయిని నువ్వు ఎందుకు రేప్ చేశావు!" కోపంగా అడిగాడు లాయర్ రంగనాథం.

"ఆరకంగానైనా పోలీసులకు సహాయం చేద్దామని" అన్నాడు ముద్దాయి గోవిందు.

—ఐ. ఎ. విక్టర్ బాబు (రాజమండ్రి)

తర్వాత ఈ విషయం గురించి నేను చాలా ఆలోచించేను నాకు అనిపించింది ప్రతీమనిషి తన అనుభవాన్ని పంచి యివ్వగలడు. కాని శవము, విజ్ఞానాన్నే విరజిమ్ముతుంది. ఇంత విజ్ఞానఖని అయిన ఈ శవాన్ని దగ్ధంచేసో, లేకపోతే భూస్థాపితం చేసో గొప్పగా ఎందుకు భావిస్తారో తెలియదు.

ఈ శవదహనం అనేది విజ్ఞానం ప్రాథమిక దశలో ఉన్నప్పుడు మనిషి ఎక్కిన మొదటిమెట్టు. ఎంత ప్రియమైన వారయినా ప్రాణం పోయిం తర్వాత మళ్ళీ వాతావరణం అంతా కలుషితంచేస్తారని, వాళ్ళను దహనమో భూస్థాపితమో చేసేవాళ్ళు, అది అలా బయలుదేరి ఆచారం అయింది.

కాని ఇప్పుడు కూడానా?

జీవితంలో ముసలివాళ్ళేకాదు వయసులో ఉన్నవాళ్ళు కూడా ఎన్నో కారణాలనుంచి చనిపోతూంటారు. చనిపోయేవ్యక్తి వయసులో ఉండి ఇంకో కొద్దిగంటల్లో పోతారనగా అతని శరీరంలో అతిముఖ్యమయిన భాగాలు ఎవరికేనా ఉపయోగపడవచ్చు. అవి మనకు పనికి రావని తెలిసి కూడా వాటిని వదులుకోనేందుకు సిద్ధపడే మనస్తత్వం ఇంకా అలవరచుకోలేదు మనం.

ఈ సృష్టిలో అసలు వ్యర్థం అంటూ ఏకీ లేదు. అన్నీ ఉపయోగపడే తీరాలి అనేవారు నాన్న

అతను బ్రతకడం కూడా అలానే ప్రతికేరు. అతను అన్నీ చాలా పొదుపుగా వాడేవారు. అలా వాడకపోతే అతనికి వచ్చేజీతంలో ముగ్గురు కొడుకుల చదువులూ పెళ్ళిళ్ళు జరిగేవే కావు

అతను చిన్న చిత్తు కాగితాన్ని కూడా వ్యర్థం కానిచ్చేవాడు కాదు ప్రతీదానికీ ఏదో

...సం అంటూ ఉంటుంది. అది తెలుసు ... కాన్ని వాడుకోవాలి. అసలు పొదుపు ... ఒక కళ. దాన్ని ఉపాసన చేయాలి. ... తవానికీ పొదుపుకూ ఎంతో తేడా ... పిసినారి తనం ఒక వ్యసనం. ఒక జబ్బు కాని ఈ పొదుపో దీనికి బోలెడంత విజ్ఞానం కావాలి, ప్రతీ అవసరాన్నీ అది తీర్చే విధానం, లోతూ తెలిసి ఉండాలి.

అతను తనలో ఉన్న ఈ భావబీజాన్ని తన చుట్టూ వెదజల్లినా, అవి సారవంతమైన భూమిలో పడి మొలకెత్తనే లేదు. అదీ అతని బాధ. దాన్ని తనతో పంచుకొనేవాడు.

అతని అనురాగాన్ని చూరగొని, విజ్ఞానాన్ని పంచుకున్న తను అతనిపట్ల ఘోరంగా ప్రవర్తిస్తాడా?


పాపాయికి అతి ఉత్తమమైనవి తల్లిపాలు.

## కాని పోతపాలు వాడవలసి వచ్చినపుడు తగు జాగ్రత్తలు వహించడం చాల ముఖ్యం.

### ఈ క్రింది 6 ముఖ్యమైన సూచనలు అనుసరించండి...

1. పాల సీసా, నిప్పల్, పాల పాత్ర మున్నగునవి శుభ్రముగా కడిగి వేడినీళ్లలో మరిగించండి. లేకపోతే పాలు సులభముగా విరిగి పోయే ప్రమాదం వుంది.

2. గ్లాక్సో పాలపొడి కలుపక ముందు నీటిని 10 ని. బాగా మరిగించి, శరీర ఉష్ణోగ్రత కంటే కొద్దిగా ఎక్కువ వేడిగా వుండేలా చల్లబరచాలి.

3. పాలను (వైద్యుని సలహా లేనిదే) ఎక్కువ పలుచన చేయకండి. ఇది పోషణ లోపానికి దారి తీస్తుంది. డబ్బాపైన ఇవ్వబడిన పాల ఆహార పద్ధతిను అనుసరించండి.

4. తల్లి పాలతోపాటు పోతపాలు పట్టే పక్షంలో రెండూ కలిసి తగినంత పరిమాణంలో పాపాయికి లభించేలా చూడండి.

5. ప్రతి మారూ తాజాగా పాలను తయారు చేసుకోండి. ఒకమారు కలిపి పట్టగా మిగిలిన పాలను మీ పాపాయికి పట్టకండి. ఎందుకంటే పాలు పాడయ్యే అవకాశాలు వున్నాయి.

6. డబ్బాపైన ఇవ్వబడిన అన్ని సూచనలను అనుసరించండి. సందేహం వస్తే డాక్టరును సంప్రదించండి.

## గ్లాక్సో సన్ షైన్ తెండి— విశ్వసనీయమైన శిశు పాల ఆహారం

గ్లాక్సో సన్ షైన్‌లో తగినంత ప్రోటీన్లు, క్రొవ్వు పదార్థములు, కార్బోహైడ్రేట్లు, విటమినులు, మినరల్స్ మరియు ఐరన్ వుండడం వలన, ఇది ఆదర్శవంతమైన సంతులిత ఆహారం. ఇది ఆరోగ్య శాస్త్ర పద్ధతులను అనుసరించి తయారు చేయబడి, డబ్బాలో నింపబడినది. పాపాయి యొక్క అత్యంత సున్నితమైన జీర్ణశక్తికి అనువైనది. వీళ్ల తరబడి తల్లులు గ్లాక్సో సన్ షైన్‌ను విశ్వసిస్తున్నారంటే అందులో ఆశ్చర్యమేముంది మరి!




గ్లాక్సో —తల్లుల విశ్వాసాన్ని పొందినది.

పాపాయికి అతి ఉత్తమమైనవి తల్లిపాలు

CASGLS-1-203 TEL

# నవలా రచయిత(త్రు)లకు

## అపూర్వ అవకాశం

ప్రేమ, పెళ్ళి, ఆవేదన లాంటి సెంట్‌మెంట్స్‌తో కూడిన
నవలలకి గుడ్‌బై చెబుతూ

కొత్తదనం వున్న రచనలని ఆంధ్రభూమి
సచిత్ర వారపత్రిక ప్రోత్సహించడం అందరికీ తెలుసు.

అలాంటి కొత్త నవలలు రాసే
రచయితలను, రచయిత్రులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో

(ఇంతవరకూ తెలుగు పత్రికా రంగంలో లేని)
ఒక సరికొత్త ప్రోత్సాహ పథకం
ప్రవేశపెడుతున్నది

రచయిత/త్రి తాను ఎన్నుకున్న కథావస్తువుకు
సరిపడు వివరాలు సేకరించడానికి ఏయే ప్రదేశాలు తిరగాలి?
దానికయ్యే సుమారు ఖర్చు ఎంత? మొదలైన
వివరాలు రాస్తూ- దానితోపాటు ఆ నవల ఒక పేజీకి
మించకుండా (సినాప్సిస్) కవరులో పెట్టి
ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక,
6, సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్-500003 కి పంపించాలి.

కథావస్తువు మాకు నచ్చినట్లయితే
రచయిత/త్రి తో మేము సంప్రదించుతాం.

ఈ మంచి అవకాశాన్ని రచయిత/త్రులు
సద్వినియోగం చేసుకోగోర్తాము—

—ఎడిటర్



### పొదుపు

కాలేజీలో 'పొదుపు' అనే అంశంమీద వకృత్వ పోటీలు జరుగుతున్నాయి.

"డియర్ ఫ్రెండ్స్! వేదికమీద చెప్పే మాటలు ఎవరూ ఆచరించరు. పొదుపుమీద అరగంట లెక్చరిచ్చి వాక్శక్తిని వృధా చేయకుండా పొదుపు చేయదలచుకున్నాను" అన్నాడు సుబ్బారావు.

అతనికి బహుమతి వచ్చింది.

—డి. జ్యోతి (సిరిపూర్ కాగజ్‌నగర్)

అతని కళ్ళు తీసింతరువాత, అతన్ని నా డిపార్టుమెంటుకు తరలించబోయినప్పుడే నా తమ్ముళ్ళు ఎంతో ప్రతిఘటించేరు.

"అలా జరిగేందుకు వీలులేదు" అన్నాడు ఆఖరివాడు తన సహజధోరణిలో.

నేనేం మాట్లాడలేదు. కాని నాముఖంలో పట్టుదల మాత్రం గట్టిగా కనిపిస్తోంది.

"మన సాంప్రదాయం అదికాదు!" అన్నాడు నా తర్వాత వాడు.

నేను హేమవైపు చూసేను. హేమ తల మరోవైపు త్రిప్పుకుంది.

"మన ధర్మాన్ని కించపరుస్తున్నావు" అన్నాడు పురోహితుడు. అక్కడ శవంచుట్టూ మూగిన వాళ్ళలో అసహ్యం తాండవిస్తోంది. మనుష్యులు అసహాయంగా ఉన్నప్పుడే యిలా తయారవుతారు. క్రోధం, అసహ్యం ఇవన్నీ చేతకాని తనానికి అలంకారాలు అన్న సంగతి నాకు బాగా తెలుసు. అయినా వాళ్ళకు సమాధానం చెప్పితీరాలి. అందుకే "నాన్న ఆఖరి కోరిక ఇది. అతనికి ఈ కర్మలలో అందులో జరిగే అవసర వ్యయంలో అసలు ఇష్టమేలేదు. ధర్మశాస్త్ర ప్రకారం అయితే చనిపోయే వాళ్ళ ఆఖరి కోరిక మన్నించి తీరాలి.

"అవి అతను తెలివిలో లేనప్పుడన్న మాటలు. వాటిని అంతగా పట్టించుకోకూడదు" అన్నారు వాళ్ళు-ముక్తకంఠంతో ముగ్గురు తమ్ముళ్ళూ.

అప్పటిదాకా శాంతంగా వున్ననేను ఒక్కసారి రెచ్చిపోయేను. నా ముఖం ఎర్రబడింది. చేతులు కొద్దిగా వణికేయి. పెదాలకొనలు కొద్దిగా సాగేయి. దౌడమీద కండరం కోపానికి ప్రతీకగా ఉలికింది.

నాలోని మూర్ఖు వాళ్ళను వెంటనే అదుపులోకి తెచ్చింది.

అప్పటిదాకా మాట్లాడుతూన్న వాళ్ళనోళ్ళు ఒక్కసారిఎండిపోయి మాటలు కరువయినట్టు- నిశ్శబ్దంగా అయిపోయేరు.

శవాన్ని మెడికల్ కాలేజీ వాన్‌లో ఎక్కిస్తూన్నప్పుడు వాళ్ళు ఒక్కళ్ళూ ముందుకు రాలేదు. నేనే నా ఎటెండరు సహాయంతో లోనికి ఎక్కించేను.

శవాన్ని మెడికల్ కాలేజీలో ఫార్మలీన్‌లో ముంచుతున్నప్పుడు "నాన్నా ప్రతీదాని ఉపయోగం తెలుసుకుని వాడుకో అన్నావు. బ్రతికి ఉన్నప్పుడు నువ్వు పాఠాలు చెప్పేవు. చనిపోయిం తర్వాత కూడా పాఠాలు చెబుతావు నాన్నా. నీది కారణ జన్మ" అంటూ డిపార్ట్‌మెంటుకు అప్పజెప్పి వచ్చేను.

నేను చేసిన ఈ పనికి ఆరోజు ఇంట్లో అన్నం ఎవరూ తినలేదు. అమ్మ సంగతి చెప్పనే అక్కరలేదు. ఆమె పొర్లిపొర్లి ఏడ్చింది.

రెండోరోజు నా వాళ్ళంతా వొక్కుమ్మడిగా 'ఛీ ఛీ మా బ్రాహ్మణ్యం మంటగలిపేవు. ఇక్కడ ఒక్క క్షణం ఉండం. ఉంటే మాపిల్లలు చెడిపోతారు. నీవు ఇంటికి పెద్దవాడివి. నీ పెదతనాన్ని సాగతీసేందుకు ఒక హద్దు అంటూ ఉంది. అది మీరితే ఎవరైనా ఒకటే. ఇక నీ గడప తొక్కం" అంటూ వెళ్ళిపోయారు. వాళ్ళతో అమ్మ కూడా వెళ్ళిపోయింది, ఆమె పోతూ "నేను యిక్కడ వుంటే నీ చేతుల్లో దిక్కుమాలిన చావు చావాల్సి వస్తుంది. సాంప్రదాయంగా చస్తే పైలోకాలు అయినా దక్కుతాయి. మీ తమ్ముళ్ళతో అక్కడ మీనాన్న కర్మ సశాస్త్రీయంగా చేయిస్తాను" అంటూ వెళ్ళిపోయింది.

ఆరోజు రాత్రి యిల్లంతా నిజంగా శవం లేచిన తావులా వుంది. పిల్లలు ముగ్గురూనిదుర పోతున్నారు. నా ఆఖరివాడు నిదురలో నవ్వుతున్నాడు. నేను బెడ్‌రూంలో యీజీచైరులో కూర్చొని టీపాయ్‌మీద కాళ్ళు పెట్టుకుని కిటికీలోంచి నక్షత్రాలు పొదగబడిన ఆకాశాన్ని దాటి చూస్తున్నాను.

హేమ ఒక చేయి గడ్డంక్రింద పెట్టుకుని రెండోచేత్తో చీర దారాలు లాగుతూ ముభావంగా ఉండిపోయింది. ఇన్నేళ్ళ మా సహచర్యంలో యిద్దరం ఒకేగదిలో ఉన్నా యింత నిశ్శబ్దంగా ఉండడం యిదే మొదటిసారి,

అర్ధరాత్రి పన్నెండు గంటలు కొట్టింది గడియారం.

అప్పుడు నాకు సన్నగా గుండెలోని బాధ పెదాలుదాటి బయటికి వస్తూన్న సంకేతం వినబడింది.

"ఎవరా బాధను అణచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మంచం వైపు తిరిగేను హేమ నోటిలో చీర కుక్కుకునేందుకు ప్రయత్నిస్తూ కనిపించింది.

"హేమా" అన్నాను.

ఆమె తలెత్తి నన్ను చూసింది.

దెబ్బతిన్న లేడిలా బెదురుతున్నాయి ఆమె కళ్ళు.

నేను కుర్చీలోంచి లేచి ఆమె దగ్గర కెళ్ళి



## చెప్పుడు మాటలు

"ఏరా రాము! మళ్ళీ సిగరెట్లు కాలుస్తున్నావట...." కోపంగా అడిగాడు రాళ్ళబాపన్న శీమూరావు.

"చెప్పుడు మాటలు వినటం ఎంతో తప్పు అన్నారు మా టీచర్" అన్నాడు రాము తెలివిగా.

-కె. దుర్గేశ్వరరావు (విశాఖపట్నం)

ఆమె చేతిని నా చేతిలో తీసుకుంటూ "ఏంటి" అన్నాను.


అప్పటివరకు ఆనకట్ట కట్టిన దుఃఖం వొక్కసారి తెగి వెల్లువలై ప్రవహించింది.

నా గుండెలమీద హేమవాలిగిపోతూ "నేను భరించలేనండి అది. మీ నాన్నతో పెనవేసుకున్న బాంధవ్యం అలాంటిదండి. తండ్రి లేని ఆమె అతనికి తండ్రి స్థానం యిచ్చింది. అతన్ని అభిమానించి గుండెలో పెట్టుకుని పూజించింది. అలాంటి హేమ నాన్నపోయిన బాధ తట్టుకోలేకపోవడంలో ఆశ్చర్యంలేదు.

అందుకే నేను "హేమా! మనం మరీ అభిమానించిన వ్యక్తిపోతే అలానేఉంటుంది" అన్నాను.

ఆమె ఏడుపు అధికం అవుతూంటే "అతను పోయేరనికాదండి. అతన్ని అనాటమీ హాలులో ఏకండకు ఆ కండ ఖండిస్తారనీ— ఏ కీలుకు ఆ కీలు తీసేస్తారనే—భావన—నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తూంది. విన్నటినుంచీ యిదే ఆలోచిస్తున్నాను నేను. అతని ఒకొక్క భాగం- ఎలా వేరవుతుందో.... అవన్నీ ఊహించుకుంటూంటే.... నా నరాలు తెగిపోతున్నాయి. నా గుండె పగిలిపోతూంది, నేను తట్టుకోలేనండీ. మామగార్ని అనాటమీ హాలునుంచి తెచ్చేయండి ప్లీజ్.... తెచ్చేయండి ప్లీజ్.... తెచ్చేయండి ప్లీజ్...." హిస్టీరికల్‌గా అయిపోతున్న హేమని గట్టిగా "హేమా ఆపు" అంటూ అరచి కుదిపేను.

ఆ కేక ఆ నిశ్శబ్ద వాతావరణంలో నా బెడ్‌రూం గోడలకుతాకి హేమ గుండెలలో ప్రతిధ్వనించింది.





బాధ ?

"మంత్రిగారు ఎందుకో విచారంగా ఉన్నారు ?" అడిగాడు సుబ్బారావు. దబ్బా న్నాడు.

"ఆ.... ఏముందీ. ఆయన సంపాదించిన ఆస్తి మూడు తరాలకి సరిపోతుంది నాలుగో తరానికి సంపాదించాలనుకునే సరికి ఎలక్షన్లు వచ్చేశాయి. అదీ వారి బాధ'' అన్నాడు సుబ్బారావు

—వకుళ (ఘన్‌పూర్)

మెల్లగా తలెత్తి నన్ను చూస్తున్న కళ్ళలోని నీళ్ళను తుడుస్తూ "హేమా! నువ్వే నా ... దేది ఒక్కసారి మనం కొత్తగా మెడికల్ కాలేజీలో కాలుపెట్టిన రోజులు గుర్తు న్నాయా హేమా. మొదటిసారి అనాటమీ డిసెక్షను హాలులో నీవు కాలుపెట్టినపుడు— వాసనకే బయటకువచ్చి కక్కుకున్నావే. ... అవి మానేసేవా. లేదే. తర్వాత కూడా ... ఏ శక్తి హేమా నిన్ను తిరిగి అందు ... వెళ్ళేటట్లు చేసింది. టేబిలుమీద ఉన్న ... వాక్కో గూర్చిపూ. వాక్కో భాగాన్ని ...స్తుంటే—ఏ శక్తి—యిప్పటి ఫీలింగు నీకు ...కుండా చేసింది హేమా నువ్వు ఏకీలు ... విడదీసిన శవం—ఏ కన్న తల్లిదో అయి ...లే. ఆరోజు రాని భావన— యీరోజు ... వచ్చింది. ఏరోజయితే శవాన్ని ... కోసి—అందులోని విజ్ఞానాన్ని బయటికి లాగేవో—ఆరోజే నీవు యిలా ఫీలయే అర్హత పోగొట్టుకున్నావు" తన మాటలు కాస్త కరుకుగా వున్నాయి. కాని అందులో సత్యం ఉంది. దీంతోనే తన కోల్పోతున్న శక్తిని కూడతీసుకోవాలనే— నా ఉద్దేశం.

"మీరు చెప్పేది నిజం అండీ" అంది హేమ మెల్లిగా తన ఆలోచనా శక్తిని కూడ దీసుకుంటూ. నేను సంతోషపడబోయాను. "కాని అంది హేమ గంభీరంగా "అది మమతలూ, మనస్సులూ పెనవేసుకోని వాళ్ళ విషయంలో. నేను కోసిన శవంతో నాకు సంబంధంలేదు. అందుకే అక్కడి విజ్ఞాన ఆర్జన అన్న తపనే ఉంది. కాని మామగారి విషయం లోనో.... తెగని బంధాలు పెనవేసుకుంది. యీ మనస్సు అలాంటి స్థితిలో వచ్చే రియాక్షన్ యిలాగే ఉండదా ?

హేమ తిరిగి అందరిలా ఆలోచిస్తూంది. తను విప్లవభావాలు ఉన్నాయనుకున్న హేమకు ఇలాంటి ఆలోచన సమంజసం కాదు అనుకొని "హేమా నీవు నాన్నకు ఈ చేతులతో తినిపించేవు. ఈ నోటితో నవ్వించేవు ఈ కళ్ళతో ఆరాధించేవు. అలాంటి నాన్న చితిలో మంటలలో భాగం తర్వాత భాగం కాలిపోతూంటే ఎలా సహించగలవు హేమా. అదే అతను బ్రతికి ఉన్నప్పుడు చిన్న బాధకు తల్లడిల్లిపోయే దానివే. అలాంటి నాన్న బండెడు కర్రలలో నిస్సహాయంగా కాలుతూంటే నీకు...."

హేమ జవాబు చెప్పలేకపోయింది.

"ఎందుకో తెలుసా హేమా. అనాదిగా మనం దానికి అలవాటుపడిపోయేం. ఎవరేనా చనిపోయారంటే శవ మీద ప్రమేయంలేకుండానే శవాన్ని కాల్చాలి అన్న భావన మన సబ్ కాన్షియస్‌లో స్థిరపడిపోయింది. ఇది తరతరాలనుంచీ జరుగుతూంది కాబట్టి మనం ఎదురుచూసేది అదే కాబట్టి శవదహనం మనలో ఏ రియాక్షన్ తెప్పించదు. కాని ఈ దహనాన్ని మొట్టమొదలు మొదలు పెట్టిన వాళ్ళకు-నీకు నాన్నని అనాటమీకి డిసెక్షన్ హాలుకి పంపించినప్పుడు ఏ ఉద్రిక్త మానసిక ఆందోళనకు గురి అయేవో అలానే అయి వుండొచ్చు. కాని ఇప్పుడు దహనం అంటే అలాంటి ఆందోళనకు గురికాము. ఎందుకు? మనం అలవాటు పడిపోయేం కాబట్టి.

మనం తీసుకున్న ప్రతీ కొత్త అడుగూ సంచలనం సృష్టించడం సహజం హేమా. కాని యిది తొందరలోనే సమసిపోతుంది. అప్పటిదాకా ఈ వ్యధ తప్పదు.

ఆమె మనస్సు ఊరడి కల్గినట్టుంది. అలానే చేతుల్లోనే నిదురపోయింది హేమ.

హేమని అతి జాగ్రత్తగా బెడ్‌మీదపడుకోబెట్టి ఆమెకు దుప్పటికప్పుతూ "ప్రశాంతంగా నిదురపో హేమా. కలత నిదురలు లేకుండా.... భావాతీత స్థితికి చేరి నిదురపో" అంటూ ఆమె బెడ్‌కు దూరంగా జరిగేడు.

నాకు తెలుసు ఈ వొత్తిడి తిరిగి రేపు మొదలు అవుతుందని. దీన్ని తట్టుకొనే శక్తి ఈ కొత్తచర్య సాంప్రదాయం అయే దాకా— వేధిస్తుందని.

ఈజీ చైరులో కూర్చున్నాను. "సృష్టిలో అనవసరం అంటూ ఏదీ లేదు రాజూ. ప్రతీదీ అవసరమే అది తెలుసుకుని దాన్ని ఉపయోగించుకోవడంలోనే ఉంది మన విజ్ఞానం. సాంప్రదాయం" అన్న నాన్నమాటలు చెవిలో ప్రతిధ్వనిస్తూంటే కళ్ళు మూసుకున్నాను. ❋

...కోసం ! శాంతి !

